# జాతకం

పూర్తిపేరు: పోత్రబతి సురేష్
పుట్టినతేది: 9-1-1993, శనివారం
సమయం: రాత్రి గం॥ 10 నుండి
10-30 లోపల
స్థలము: నంద్యాల, కర్నూలు జిల్లా

మేడమ్‌గారూ! నేను టెన్త్ క్లాస్‌లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయినాను. 2011లో ఇంటర్ మొదటి సంవత్సరం సీ.ఈ.సీ., లో అన్ని సబ్జెక్ట్స్ ఫెయిల్ అయినాను. నాకు చదవు మీద ఇంట్రస్టు లేదు. ఐటిఐ లో ఎలక్ట్రీషియన్ కోర్సు చేయాలని అనుకొనుచున్నాను.

**నా పుట్టిన తేది ప్రకారం ఏ నక్షత్రం వచ్చును. మంచి దశ వచ్చునా. ఏ పనిలో రాణిస్తాను. ఏ రత్నమును ధరించవలెను. దయచేసి నా దిశ, దశ, నక్షత్రాలు అన్నియు వివరముగా తెలపగలరని కోరుచున్నాము. నాకు మనః శాంతి లేదు. ఏ పని చేయలేకపోతున్నాను. మా తల్లిదండ్రులకు నేను వ్యతిరేకముగా ప్రవర్తించున్నాను. నేను పుట్టినపుడు జంజము తో అనగా ప్రేవులు మేడను వేసుకొని పుట్టినాను అని నా తల్లిదండ్రులు చెప్పుచున్నారు. కావున దయ ఉంచి మీరు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించగలను. నాకు పుట్టిన యేడు నుంచి ఏ నక్షత్రము ఎన్ని సంవత్సరము ఉన్నదో, ఇప్పుడు ఏ నక్షత్రము ఎన్ని రోజులు జరుగునో వివరంగా తెలుపండి.**

**- పి.సురేష్, నంద్యాల**

మీ నక్షత్రం పుష్యమి 3వపాదం, మీకు కర్కాటక రాశి, సింహలగ్నం, నడిచే దశ బుధ/రాహు 2012 దాకా. అయితే మీరు కింది పరిష్కారాలు పాటించండి.

★ పెద్దవారికి గౌరవం ఇవ్వటం, మంచిగా మాట్లాడటం మొదటి పరిష్కారం.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు :** .............................
**పుట్టిన తేదీ :** .............................
**పుట్టిన సమయం :** .......................
**పుట్టిన వూరు (మండలం) :** ............
**ప్రశ్న :** .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...


**'జాతకం'**
**'సూర్య' ఆదివారం**
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com


★ కుడిచేతి చూపుడు వేలికి ధరించండి 2 కెరెట్స్ పుష్యరాగం.
★ కెంపు - కుడిచేతి వుంగరం వేలికి ధరించండి 2 కెరెట్స్
★ దక్షిణం పనికారాదు ఇల్లు ముఖం (అందులో వున్నారని తెలుస్తున్నది)
★ 2014 తర్వాత అంతా శుభం
★ కోపం, చిరాకు తగ్గించుకోండి
★ పర్సనల్ అపాయింట్‌మెంట్‌తో కలవండి.

★★★

పేరు: రాకేష్
పుట్టినతేది : 17 జూలై 1991
సమయం: సాయంత్రం 6-00 గం॥ నుండి 6-15 ని॥ల మధ్య
జన్మించిన స్థలం: నిజామాబాద్ (లక్ష్మారెడ్డి ఆసుపత్రి)

**ప్రశ్న: నేను డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాను. చదువులో పూర్తిగా వెనుకబడి ఉన్నాను. అతికష్టం మీద డిగ్రీకి వచ్చాను. ఇక్కడ సైతం నా పరాజయ జైత్రయాత్ర కొనసాగుతోంది. మా తల్లిదండ్రులకు ఒక్క కొడుకుని. అన్నింటా వెనుకడుగే. ముగ్గురు, ఆడపిల్లల తర్వాత జన్మించాను నేను. నా జీవితంలో ఉన్నత స్థితి వచ్చేది. ఎలా? మరీ ఇంత నష్ట జాతకుణ్ణా? ఏ రంగంలో స్థిరపడగలనో సూచించండి? ఎప్పుడు? నాకు దైవభక్తి చాలా ఎక్కువే మరి. ఎందుకింత నాకు ఈ గడ్డు పరిస్థితులు ఏదైనా పని మొదలు పెడితే కాదు. చదవడంలోను వాయిదాలు. ఇక నా జీవితం ఇంతేనా? దయతలచి సూచించగలరు? ఇంకా శనిదేవుని ఫోటో ఇంట్లో ఉండవచ్చా? మేము ఇటీవల గృహప్రవేశం చేసినాము. మా ఇంట్లో అద్దెకు ఉండే వ్యక్తి వద్ద శని దేవుని ఫోటో ఉంది. ఇది మంచిదేనా?**

**- రాకేష్, నిజామాబాద్**

మీకు దాదాపు 2014 దాకి ఇదే స్థితి వుండే అవకాశలున్నాయి. ఏలినాటి శని వల్ల, లగ్నరాహు దశ వల్ల, బాధక బుధ అంతర్దశ వల్ల ఇలా చాలా చాల ఇబ్బందులు పడుతున్నారు. విద్య విఘ్నాలు, ఎదుగుదల లేని పరిస్థితులు.

పరిష్కారాలు.

★ 'కెంపు' కనీసం ఒక కెరెట్ కుడిచేతి మధ్య వ్రేలికి ఆదివారం ఉదయం 6-7 మధ్య ధరించుట మంచిది.
★ బుధవారం 'దుర్గదేవి గుడిలో' కుంకుమ పూజ వీలయితే చేయించండి. లేదా 16 బుధవారం దేవాలయానికి వెళ్ళండి.

" దుర్గేస్మృతా హరసిభీతి మశేషజంతోః
స్వస్థైః స్మృతా మతిమతీవ శుభాం దదాసి
దారిద్ర్య దుఃఖ భయహారిణికాత్వదన్యా
సర్వో పకార కరణాయసదార్ద్ర చిత్తా!"
( 21 సార్లు నిత్యం) 2014 సం॥ దాకా

★ ఉత్తర ముఖం మీకు పడదు.

★★★

నా పేరు: యం.నాగసంపత్
తేది: 23-05-1973, విజయవాడ లో జన్మించాను. సమయం : 12.30. రెండో సంతానం

**తొందరపాటు కోపం ఎక్కువ. కోపం వల్ల అందరికి శత్రువు అవుతున్నాను. మంచి రెమిడీస్, ధరించవల్సిన రింగ్ తెలుపండి.**

**- యం.ఎన్.సంపత్, సూర్యపేట**

మీరు పుట్టిన లగ్నం వల్ల కోపం చాలా తీవ్రంగా వుంది. ముందుగా అందర్నీ గౌరవించటం తప్పక ఆచరించాల్సింది. పెద్ద వారికి మర్యాద ఇవ్వటం వల్ల వారి ఆశీస్సులు మీకు తప్పక అవసరం. అనవసర విషయాలలో తలదూర్చి మధ్యవర్తిత్వం నడపవద్దు.

★ ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన 7 వారాలు
★ కనకపుష్యరాగం వెండిలో ఒక కెరెట్‌పైన
★ "దక్షణం" దిక్కు గృహానికి అనుకూలం కాదు
★ పెద్దవారికి గౌరవం ఇవ్వాలి
★ ప్రతిమాట మాట్లాడే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించి, మాట్లాడాలి
★ మాటలు తక్కువగా మాట్లాడి ఎదురి వారిని ఎక్కువగా అర్థం చేసుకోవాలి
★ తప్పక మీకు మంచి భవిష్యత్తు ఉంది

★★★

పేరు : ఎ.ఎస్.పవన్‌కుమార్
పుట్టినతేది : 21-11-1959, శనివారం
పుట్టిన సమయం: రాత్రి 10-57
పుట్టిన ఊరు: నెల్లూరు

**ప్రశ్న: నాకు ఉద్యోగం మార్పు ఉన్నదా? నా ఉద్యోగాభివృద్ధి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో వివరించండి?**

మీకు ప్రస్తుతం అర్ధష్టమ శని 2014 దాకా ఉంది. 2002 నుంచి 2009 దాకా ఏలినాటి శని నడిచింది. అయితే మీరు 2013 అక్టోబర్ నుంచి 2014 మధ్య ఉద్యోగ మార్పు ఆర్థికాభివృద్ధి ఉన్నది.

**పరిహారాలు:**

★ దక్షిణగ్నేయం పనికి రాదు
★ తూర్పు, ఈ శాన్యం మంచిది
★ పగడం ధరించండి కుడి చేతి ఉంగరం వ్రేలికి 2 కెరెట్స్ పైన
★ ప్రతి శుక్రవారం దేవాలయం సందర్శన "శ్రీరాజమా తంగ్యైనమః" (నిత్యం గం॥)
★ ఆరోగ్యపరంగా కూడా జాగ్రత్తగా వుండుట అవసరం



డా. ఈదుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు